క్లుప్తంగా

ఆత్మీయ కలయిక



వైఎస్సార్‌సీపీ అధినేతతో అక్కాబత్తుల

జంగారెడ్డిగూడెం: ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి పక్షాన పోరాడాలని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచించారని వైఎస్సార్‌సీపీ మండల జనరల్ సెక్రటరీ లక్కాబత్తుల వెంకటరమణ అన్నారు. మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని వెంకటరమణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని పార్టీ పరిస్థితులను వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి వివరించామన్నారు. ఈ సందర్భంగా అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని, రాబోయేది మన ప్రభుత్వమేనని, అప్పటి వరకు నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారన్నారు.

సరమ్మ పేరంటాల ఉత్సవాలు ప్రారంభం

లింగపాలెం: గ్రామ దేవత సరమ్మ పేరంటాల ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ మేరకు బుధవారం సరమ్మను గ్రామంలో డప్పులు, డ్యాన్సులతో విచిత్ర వేషధారణలు, మేళతాళాలు, కోలాటాలతో అంగరంగ వైభవంగా ఊరేగింపు ప్రారంభమైంది. 13వ తేదీ గురువారం ఆలయంలో అమ్మవారి అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమం నిర్వహించనున్నారు.

అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు

కొయ్యలగూడెం: గుర్వాయిగూడెం హరిహర సుత అయ్యప్పస్వామి ఆలయంలో బుధవారం సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. నెక్కలపూడి సూర్యచంద్రరావు, చిన్ని వాసుస్వామి, గంగు జగన్‌మోహన్‌రెడ్డి, రొక్కం కృష్ణారావు, కూన పార్వతి, డాక్టర్ రామచంద్ర బాబు దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా మదన గోపాలుని కల్యాణోత్సవాలు

కొయ్యలగూడెం: రుక్మిణీ సత్యభామ సమేత మదనగోపాల స్వామి ఆలయంలో బుధవారం నిత్య హోమం, ప్రధాన హోమం బలిహరణ కార్యక్రమాలు నిర్వహించారు. కల్యాణోత్సవాల్లో భాగంగా బుధవారం అర్చకులు శేషాచార్యులు, పార్థసారథి ఆధ్వర్యంలో కమిటీ అధ్యక్షుడు మద్దు గోపి దంపతుల చేత హోమ పూజలు చేయించారు.

ఎక్సైజ్ అధికారుల దాడులు

లింగపాలెం: చింతలపూడి ఎక్సైజ్ సర్కిల్ అధికారులు బుధవారం మండలంలోని అన్నపనేనివారిగూడెంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 10 లీటర్ల నాటుసారా కలిగిన రాచప్రోలు జానకి, పాలగాని రాజేశ్వరిలను అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేశామన్నారు. అలాగే నాటుసారా కేసులో నిందితురాలైన నక్కా వెంకమ్మను అరెస్టు చేసి చింతలపూడి మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరిచినట్లు చెప్పారు. దాడుల్లో ఎస్సైలు ఆర్‌వీఎల్ నరసింహారావు, అబ్దుల్ ఖలీల్ పాల్గొన్నారు.

మహాధర్నాను విజయవంతం చేయండి

చింతలపూడి: డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల వేతనాలు పెంచాలని మార్చి 19న విజయవాడలో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు పిలుపునిచ్చారు. సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మహాధర్నా కరపత్రాన్ని ఆవిష్కరించారు.

చెత్త నుంచి సంపద సృష్టి

చింతలపూడి: గ్రామాల్లో చెత్త సేకరణ ద్వారా తడి, పొడి చెత్తను వేరు చేసి ఆ వ్యర్థాల నుంచి ఎరువులను తయారు చేసి సంపద సృష్టించుకోవచ్చని ఈఓపీఆర్డీ జేఎం రత్నకుమార్ తెలిపారు. జిల్లా పంచాయతీ అధికారి అనురాధ ఆదేశాల మేరకు మండలంలోని యర్రంపల్లి గ్రామ పంచాయతీలో సంపద సృష్టి కేంద్రాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. డీపీఆర్‌సీ శ్యామలరావు, కార్యదర్శి షేక్‌లాల్ అహ్మద్, పంచాయతీ సర్పంచ్ అగ్నేశమ్మ, ఉప సర్పంచ్ జంగా చెన్నకేశవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నిరాధార ఆరోపణలు తగదు

కుక్కునూరు: సీపీఎం నాయకుడు యర్రంశెట్టి నాగేంద్రరావు తనపై అవినీతి ఆరోపణలు చేయడాన్ని విద్యుత్ శాఖ ఏఈ మోహన్ పాపారావు తీవ్రంగా ఖండించారు. బుధవారం ఈ విషయమై ఏఈ మాట్లాడుతూ నాగేంద్రరావు విద్యుత్ కార్యాలయానికి వచ్చి డబ్బులు డిమాండ్ చేశారన్నారు. ఇకపై తనపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే పరువునష్టం దావా వేస్తానని హెచ్చరించారు.

15న చలో విజయవాడ

కొయ్యలగూడెం: మీటర్ రీడర్ల ఫోరం ఈ నెల 15వ తేదీన చేపట్టే చలో విజయవాడ కార్యక్రమాన్ని రీడర్ల అసోసియేషన్ సభ్యులు విజయవంతం చేయాలని అసోసియేషన్ నాయకులు ఓగిరాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో బుధవారం పేర్కొన్నారు. పొన్నపల్లి మల్లేశ్వరరావు, నాగేశ్వరరావు, యర్రమల్ల లోకేష్ పాల్గొన్నారు.

ప్రజలకు అండగా వైఎస్సార్‌సీపీ

ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవాలు

బుట్టాయగూడెం: 2029 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కష్టపడి పని చేయాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సొసైటీ అధ్యక్షుడు ఆరేటి సత్యనారాయణ, పార్టీ మండల కన్వీనర్ అల్లూరి రత్నాజీలు పేర్కొన్నారు. మండల కేంద్రమైన బుట్టాయగూడెంలో ఆరేటి కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మొడియం రామతులసి, వైస్ ఎంపీపీ గగ్గులోతు మోహన్‌రావు, సర్పంచ్ ఉయికే బొజ్జి దొర, నాయకులు ఈదా మధు, కె. ప్రసాద్, సోదెం సుధాకర్, కోరం బద్రి, దొండపాటి బాలు, కొవ్వాసి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

పార్టీని బలోపేతం చేయాలి

చింతలపూడి: వచ్చే ఎన్నికలకు పార్టీని మరింత బలోపేతం చేసుకుని వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని వైఎస్సార్‌సీపీ జిల్లా మున్సిపల్ విభాగం అధ్యక్షుడు బొడ్డు వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. స్థానిక మారుతీనగర్‌లో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బొడ్డు వెంకటేశ్వరరావు, ఎం.దిలీప్, ఎస్.కాంతారావు, ఎం.గురుబ్రహ్మం, కొప్పుల నాగేశ్వరరావు, తల్లాబత్తుల శ్రీనివాసరావు, గొట్టాపు బాబు, ఎన్.దుర్గారావు, రామరాజునాయక్, కాటూరి ఏలియ, వెంపాకృష్ణ, పి.మాధవరెడ్డి, బండారు గోపి, దారా పేర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే పేద, బడుగు, బలహీన వర్గాలకు మేలు

లింగపాలెం: పేద, బడుగు, బలహీన వర్గాలకు మేలు కలిగిన ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమని పలువురు నేతలు పేర్కొన్నారు. బుధవారం లింగపాలెంలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కొఠారి మోహనరావు, ముసునూరి వెంకటేశ్వరరావు, తగరం హేమలత, భీమిరెడ్డి సోమిరెడ్డి, బి.ప్రభాకరెడ్డి, నూతుల పాటి శ్రీను, రఘు, బేతిన మధు, టి.జయరాజు, కె.వెంకటేశ్వరరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చింతలపూడి: మహానేత వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు



కుక్కునూరు: కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కామవరపుకోట: వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు



ద్వారకాతిరుమల: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం

కొయ్యలగూడెం: వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం కొయ్యలగూడెంలోని వైఎస్సార్ నగర్‌లో నిర్వహించారు. మహానేత విగ్రహం వద్ద మండల కన్వీనర్ గొడ్డటి నాగేశ్వరరావు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో గంజిమాల రామారావు, మంతెన సోమరాజు, నూకల రాము, గంటా శ్రీను, మారిశెట్టి శ్రీను, చిటికెన నాగార్జున, మట్టా సత్యనారాయణ, ఎస్కే నాగూర్, పూలపల్లి రవి, తదితరులు పాల్గొన్నారు.

పేదల కోసం వైఎస్సార్‌సీపీ ఆవిర్భవించింది

ద్వారకాతిరుమల: పేదల కోసమే వైఎస్సార్‌సీపీ ఆవిర్భవించిందని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. మండల కేంద్రమైన ద్వారకాతిరుమలలో వైఎస్సార్‌సీపీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అచ్యుత ఏసుబాబు, రుద్ర వెంకట శివాజీ, పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, ఉక్కుర్తి వెంకటరావు, చిలుకూరి చంద్రం, చెన్నూరి రామకృష్ణ, చిలుకూరి నాగ సుబ్రహ్మణ్యం, దూలపల్లి ప్రసాద్, రామాయణం నాగాచారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం

కామవరపుకోట: మండలంలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల వైఎస్సార్‌సీపీ శ్రేణులు కొత్తూరు బస్టాండ్ వద్ద వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ రామకృష్ణ, సాయన కనకరాజు, సాయిల స్వాతి, నానాది సాగర్, మెరుగు బాబురావు, బందేల ఆనంద ప్రభాకర్, మేడంకి విజయరావు, ఎస్కే కరీముల్లా, గుమ్మడి శ్రీను, చింతపల్లి సుదీర్, సకలబత్తుల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు వైఎస్సార్‌సీపీ అండ..

టి.నరసాపురం: కార్యకర్తలకు వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని జెడ్పీటీసీ సామంతపూడి బాల సూర్యనారాయణ రాజు, పార్టీ మండల కన్వీనర్ శ్రీను రాజులు అన్నారు. వైఎస్సార్‌సీపీ 15వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వాసిరెడ్డి మధు, దేవరపల్లి ముత్తయ్య, దారబోయిన లక్ష్మీ వెంకటేశ్వరరావు, సునంద, కాల్నీడి సుబ్బారావు, బోళ్ల రంగారావు, దాకారపు సూర్యారావు, కురసం నిరీక్షణరావు, వంటిపల్లి సుబ్రహ్మణ్యం, కనిపెడ నాగేశ్వరరావు, కటకం మల్లికార్జునరావు, నార్లపాటి దుర్గారావు, నల్లూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మహానేత వైఎస్సార్‌కు ఘన నివాళి

కుక్కునూరు: మండలంలో బుధవారం వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులు కుక్కునూరు ప్రధాన సెంటర్‌లో మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తాండ్ర రాజేష్, రావు వినోద్, మాదిరాజు వెంకన్నబాబు, రాయి రవి, కుచ్చర్లపాటి చిన్న నరసింహరాజు, రాయి సత్యనారాయణ, మల్లేల చంటినాయుడు, వేల్పుల శ్రీను, పులి బద్రరావు, కుక్కునూరు ప్రసాద్, వేల్పుల రవి పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాటం



జంగారెడ్డిగూడెంలో వైఎస్సార్‌సీపీ జెండాను అవిష్కరిస్తున్న నాయకులు

జంగారెడ్డిగూడెం: వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తినలక్ష్మి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి జెట్టి గురునాథరావు, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి అన్నారు. వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జంగారెడ్డిగూడెం గంగానమ్మ గుడి సెంటర్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చిటికెల అచ్యుతరామయ్య, ముప్పిడి అంజి, బీవీఆర్ చౌదరి, కాసర తులసీ రెడ్డి, ముప్పిడి శ్రీను, కౌన్సిలర్లు పీపీఎస్ చంద్రరావు, ఎల్‌వీఆర్, ఏవీ రమణమూర్తి, ఉగ్గం దుర్గాప్రసాద్, సంకు సురేష్, కఠారి వాసు, నాయకులు బత్తిన చిన్న, కంచర్ల విష్ణు, షేక్ అక్బర్, చనమాల శ్రీను, చిప్పాడ వెంకన్న, షేక్ అమీర్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఆవిర్భావ వేడుకలు

పోలవరం రూరల్: వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పోలవరం, కొత్త పట్టిసీమ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం మహా నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, కన్వీనర్ బుగ్గా మురళీకృష్ణలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాడుం శ్యామ్, ఆకుల బుజ్జి, మాదేపల్లి హరిబాబు, ఇప్పర్తి రాంబాబు, సొబ్బన మోహన్, షేక్ ఫాతిమున్నీసా, అక్కాబత్తుల రాజు, మైగాపుల దుర్గాప్రసాద్, సింహాద్రి వెంకట్రావు, అడ్డగర్ల సాయిబాబు, వలవల బాలాజీ, రంబ శ్రీనివాస్, ఘంటా రాంబాబు, తోట సత్యనారాయణ, అడ్డగర్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



కొయ్యలగూడెం: పతాక ఆవిష్కరణ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



పోలవరం: మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు



టి.నరసాపురం: కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



బుట్టాయగూడెం: కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



లింగపాలెం:వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న నేతలు

రోడ్డు నిర్మించాలని పీఓకు వినతి

బుట్టాయగూడెం: మండలంలోని మారుమూల గ్రామమైన రేగులపాడు, రేపల్లె, డోలుగండి గ్రామాలకు రహదారి నిర్మాణం చేపట్టాలని కోరుతూ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కె.రాములు నాయక్‌కు గ్రామస్తులు, ఐఎఫ్‌టీయూ నాయకులు ఎస్.రామ్మోహన్ బుధవారం ఒక వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో లంకపాకల నుంచి గానుగుమామిడి రహదారి వరకూ రోడ్డు నిర్మాణ పనులు చేశారని చెప్పారు. అయితే గానుగుమామిడి నుంచి డోలుగండి, రేపల్లె, రేగులపాడు వరకూ రోడ్డు పనులు చేపట్టాల్సి ఉందన్నారు. వర్షాలకు ఆ రోడ్డు పూర్తిగా పాడైపోయి గ్రామస్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అయితే పనులు చేపట్టేందుకు నిధులు కూడా మంజూరయ్యాయని చెప్పారు. ఈ రోడ్డు నిర్మాణానికి సంబంధించి ఫారెస్ట్ అధికారులు అభ్యంతరాలు చెబుతున్నారని దీంతో పనులు చేయించే అవకాశం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా గ్రామాలకు రోడ్డు నిర్మాణానికి అనుమతి తీసుకొచ్చి పనులు పూర్తయ్యే విధంగా కృషి చేయాలని పీఓను కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన గిరిజనులు, తదితరులు పాల్గొన్నారు.



ఐటీడీఏ పీఓకు వినతిపత్రం అందిస్తున్న గ్రామస్తులు

కదం తొక్కిన నిరుద్యోగులు

యువత పోరు సూపర్ సక్సెస్

ద్వారకాతిరుమల: కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో అబద్ధపు హామీలు ఇచ్చి యువత జీవితాలతో ఆటలాడుతుందని మాజీ హోం మంత్రి తానేటి వనిత ధ్వజమెత్తారు. వైఎస్సార్‌సీపీ తలపెట్టిన యువత పోరు కార్యక్రమం దేవరపల్లి మండలం యర్నగూడెం నుంచి రాజమహేంద్రవరం వరకు నిర్వహించారు. ముందుగా యర్నగూడెంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచి నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున ర్యాలీగా రాజమండ్రికి పయనమయ్యారు. బొమ్మూరులోని పార్టీ కార్యాలయం నుంచి మాజీ ఎమ్మెల్యేలు జక్కంపూడి రాజా, తలారి వెంకట్రావు, సూర్యనారాయణరెడ్డి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్, రాజమండ్రి పార్లమెంటరీ కన్వీనర్ గూడూరి శ్రీనివాస్ తదితరులతో కలిసి కలెక్టరేట్‌కు వెళ్లి, జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రతాపనేని వాసు, దాకారపు బంగారమ్మ, పాకలపాటి త్యాగ భీమేశ్వరరావు, బొండాడ వెంకన్నబాబు, పెద్దిరెడ్డి జ్యోతిశ్రీనివాస్, మల్లెపూడి నాగమణి, భోగరాజు సాయికృష్ణ, షేక్ భాషా, పసుపులేటి ఏసుబాబు, మటపర్తి పుల్లారావు, చెలికాని బుల్లియ్య, యాచమనేని నాగేశ్వరరావు, బసివిరెడ్డి వెంకట్రామయ్య, దాకారపు అగ్గియ్య, దాసరి రాంబాబు, గుర్రాల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



మాజీ మంత్రి వనితతో యువత పోరు నిర్వహిస్తున్న మాజీ మంత్రి చెల్లుబోయిన, మాజీ ఎమ్మెల్యేలు

ఉచిత నేత్ర వైద్య శిబిరం

పోలవరం రూరల్: మండలంలోని చేగొండిపల్లిలో ఐటీడీఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఓఎన్‌జీసీ సౌజన్యంతో గౌతమి నేత్రాలయం వైద్య నిపుణులు ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 500 మందికి వైద్య సేవలు అందించి 200 మందికి ఉచితంగా కళ్లజోళ్లు అందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఐటీడీఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ గంగు అనిల్‌కుమార్ మాట్లాడుతూ ప్రజారోగ్య సంరక్షణకు ఓఎన్‌జీసీ అందించిన సేవా సహకారాలు ఎనలేనివన్నారు. గిరిజనులకు ఆరాధ్య దైవం భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాల సందర్భంగా శిబిరం నిర్వహించారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కలుం బాపిరాజు, జారం సీతారామలక్ష్మి, మాజీ వైస్ ఎంపీపీ చాపర్ల వెంకటాచలం, కొవ్వాసి జగదీశ్వరి, కాటాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



వైద్యశిబిరంలో మాట్లాడుతున్న ఐటీడీఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ అనిల్‌కుమార్

సమాజ సేవలో లయన్స్ క్లబ్ ముందంజ

చింతలపూడి: సమాజ సేవలో లయన్స్ క్లబ్ ముందు వరుసలో ఉంటుందని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ పీఎంజేఎఫ్ కాకరాల వేణుబాబు అన్నారు. బుధవారం జోన్ చైర్ పర్సన్ వల్లి కృష్ణవేణి అధ్యక్షతన జోన్ క్లబ్‌ల జిల్లా గవర్నర్ వార్షిక అధికారిక పర్యటన నిర్వహించారు. చింతలపూడి, ఎర్రంపల్లి, టి.నర్సాపురం, ప్రగడవరం క్లబ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా లయన్స్ జిల్లా గవర్నర్ కాకరాల వేణుబాబు, అదనపు కార్యదర్శి విష్ణు కుమార్, జిల్లా కోశాధికారి రామారావు పాల్గొన్నారు. 4 క్లబ్‌లకు జిల్లా జీఎస్టీ కో–ఆర్డినేటర్ చిల్లపల్లి రామ్మోహన్‌రావు, విజయలక్ష్మి ఆర్థిక సహాయంతో ఒక్కో క్లబ్‌కు రూ.10,000 చొప్పున నిధులు అందజేశారు. రాఘవాపురం గ్రామానికి చెందిన పేద మహిళలకు కుట్టు మెషీన్లు పంపిణీ చేశారు. విలాస కుమారి, బాలస్వామి, మాధవి, జయమ్మ, చిల్లపల్లి విజయలక్ష్మి, చింతనిప్పుల మాధవి, కృష్ణకుమారి, జంగా చెన్నకేశవరెడ్డి, నరసింహారావు పాల్గొన్నారు.



మహిళలకు కుట్టు మెషీన్లు పంపిణీ చేస్తున్న లయన్స్ జిల్లా గవర్నర్ కాకరాల వేణుబాబు

పొగాకుతో క్యాన్సర్ ముప్పు

జంగారెడ్డిగూడెం: పొగాకు, క్యాన్సర్ కవల పిల్లలని, పొగాకు సేవించడం వలన పలు అనర్థాలు కలుగుతాయని ఏలూరు సార్వత్రిక ఆసుపత్రి సైకాలజిస్ట్ కేసీహెచ్ వీర్రాజు అన్నారు. జంగారెడ్డిగూడెం జెడ్పీ బాలుర హైస్కూల్‌లో బుధవారం ప్రపంచ ధూమపాన వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన చైతన్య సదస్సులో ఆయన మాట్లాడుతూ ధూమపానం, మద్యపానం వలన కలుగు నష్టాలను వివరిస్తూ వాటి వల్ల కుటుంబాలు ఆర్థికంగా ఎలా చితికి పోతున్నాయో, ప్రాణ నష్టం జరుగుతుందని వివరించారు. కావున ఈ అలవాటును మానిపించడానికి డీహాబిటేషన్ సెంటర్లు నడుపుతున్నామన్నారు. పాఠశాల ఫస్ట్ అసిస్టెంట్ ఎం.విజయప్రకాష్, తల్లాడి జగదీష్, ఎంఏ నబీ తదితరులు పాల్గొన్నారు.

కెరీర్ గైడెన్స్‌పై అవగాహన

జంగారెడ్డిగూడెం: సీఎస్‌టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెట్‌వెల్ జిల్లా ఉపాధి నియామక అధికారి బుధవారం కెరీర్ గైడెన్స్ తరగతులు నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.ప్రసాద్‌బాబు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు కెరీర్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు బానిసలు కాకుండా వారి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. అనంతరం డిస్ట్రిక్ ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసర్ బి.మధుభూషణరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుకొని ఉపాధి పొందాలంటే విద్యతోపాటు పలు రంగాలలో పట్టు సాధించాలన్నారు. జిల్లా ప్లేస్‌మెంట్ అధికారి రాజు మాట్లాడుతూ చదువుకున్న విద్యార్థులతో పాటు ఉద్యోగ అవకాశాలు కూడా ఇటీవల కాలంలో పెరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బి.అశోక్, ఎం.శ్రీనివాసరావు, జె.రాజా శ్రీకాంత్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సు నిర్వహిస్తున్న అధికారులు

మూత్ర పిండాల పాత్ర కీలకం

కొయ్యలగూడెం: అంతర్జాతీయ మూత్రపిండాల అవగాహన దినోత్సవం బయ్యనగూడెం పీహెచ్‌సీలో బుధవారం నిర్వహించారు. జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రి డయాలసిస్ సెంటర్ వైద్యులు పాల్గొని మూత్రపిండాల రక్షణ, డయాలసిస్ గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ కోట సుబ్బారావు హాజరై ప్రసంగించారు. శరీర అవయవాల్లో మూత్ర పిండాల పాత్ర కీలకమన్నారు. బయ్యనగూడెం వైద్యాధికారి డాక్టర్ వి.సత్యనారాయణ, ఆరోగ్య విస్తరణ అధికారి ఎల్.సుబ్రహ్మణ్యం, సూపర్‌వైజర్ బాషా, మరియమ్మ, స్టాఫ్ నర్స్ జి.రత్నకుమారి, ఫార్మసిస్ట్ వరలక్ష్మి, టెక్నీషియన్ సలీం, ఆరోగ్య సహాయకులు సుబ్బారావు, రవితేజ తదితరులు పాల్గొన్నారు.



బ్రోచర్లను విడుదల చేస్తున్న వైద్య ఆరోగ్యశాఖ అధికారులు

పౌష్టికాహార లోపంతో ఆరోగ్య సమస్యలు

బుట్టాయగూడెం: సకాలంలో చిన్నారులకు అందించే పోషకాహారం శారీరక, మానసిక అభివృద్ధికి దోహదపడుతుందని బుట్టాయగూడెం సీడీపీఓ ఏలూరు తులసి అన్నారు. బుధవారం మండలంలోని కేఆర్‌పురం, పీఆర్‌గూడెం సెక్టార్ల పరిధిలో గల జరుగుతున్న పోషణ్‌బీ–పఢాయిబీ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషకాహారం లోపిస్తే పిల్లలు బరువు తగ్గడంతోపాటు అనేక అనర్థాలకు దారి తీస్తుందని అన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు వై.వెంకటలక్ష్మి, ఎన్‌వీ సత్యవతి, కె.పద్మజ్యోతి, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు బెంచీల అందజేత

కామవరపుకోట: మండలంలో తడికలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రామస్తులు దాతల సహకారంతో రూ.14.5 లక్షల విలువ గల బెంచీలను హెచ్‌ఎం అంగులూరి సర్వేశ్వరరావుకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా బెంచీలు ఇచ్చిన దాతలకు ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఎంఈఓ–2 ప్రశాంత్ కుమార్, బొంతు వెంకటేశ్వరరావు, వంగపండు శ్రీను, మెరుగు సుందర్రావు, దోమతోటి నతానియల్, నెల్లూరు సత్తిబాబు, బొప్పన ప్రసాద్‌రావు, నందిగం శ్రీనివాసరావు పాల్గొన్నారు.